# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 09 జూన్, 2026 | పేజీలు :06


## నేడు స్టేషన్‌ఘనపూర్‌లో భట్టి విక్రమార్క పర్యటన


వివరాలు మెయిన్‌లో...

# నీట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్2026 ప్రవేశ పరీక్షలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశ ంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జి ల్లాలో ఏర్పాటు చేసిన 12 పరీక్షా కేం ద్రాల్లో మౌలిక స దుపాయాలు, భద్రతా చర్యలు, తాగునీ టి సౌకర్యం, వి ద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్ష అని, అందువల్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, తాగు నీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సిసికెమెరాలు, తగిన బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదే శించా రు. అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా అ వసరమైన మార్గదర్శకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచాలని ఆదేశి ంచారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చ ర్యలు చేపట్టాలని తెలిపారు.పరీక్ష నిర్వహణలో పాల్గొనే కేంద్ర నిర్వాహకులు, ఇన్విజిలేటర్లకు మార్గదర్శకాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పరీక్ష గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియలో నిర్దేశిత ని బంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖ లు సమన్వయంతో పనిచేసి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్, నోడల్ అధికారి బిక్షపతి, హనుమకొండ ఎసిపి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీశంకర్, ఇడిఎం శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ముందు చేనేత కార్మికుల ధర్నా


వివరాలు మెయిన్‌లో...

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ప్రజాపక్షం/ములుగు:**ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 64 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 20, పెన్షన్లకు 17, ఇతర శాఖలకు సంబంధించినవని 27 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, ఎం సంపత్‌రావు, డిఆర్ఓ రవి కుమార్, ఆర్‌డిఓ కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజావాణి అర్జీలను ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు సమర్పించారు. ప్రజావాణి దరఖాస్తుల్లో పెన్షన్లు 15, భూభారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 15, ఇతర 40, మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి


వివరాలు మెయిన్‌లో...

## వర్షాలు కురువాలని మహిళల ఆటపాటలు..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**వర్షాలు కురువాలని,పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ తెలంగాణ పల్లెటూళ్లలోని ఆడపడుచులు,మహిళలు సాముహికంగా కోలాటాలు,పాటలు పాడి వరుణ దేవుడిని ప్రార్థించే పురాతన సాంప్రదాయం ఉంది. ఈ క్రమంలో నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు కొమ్ములవంచ గ్రామంలో ఉపాధి హమీ పనులకు వెళ్తున్న మహిళలు మృగశిర కార్తె ప్రారంభం సందర్భంగా పని ప్రదేశంలో ఆడిపాడారు.బిందెను ఆలంకరించి అక్కడున్న వివధ రకాల పూలను సేకరించి వాటిని ఒకచోట అందంగా ఆలంకరించి వరుణ దేవుని కరుణ కోసం పాటలు పాడి నృత్యాలు చేశారు.

## గ్రామ సభ టెంట్ కిందపడి గాయాలు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**గ్రామ సభలో టెంట్ కిందపడటంతో గ్రామస్థురాలికి గాయాలు అయిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం 11గంటలకు ప్రారంభం కావల్సిన గ్రామ సభ సాయంత్రం 4గంటలకు ప్రారంభం అయింది.ఈ క్రమంలో ఒక్కసారిగా గాలి బీభత్సం సృష్టించడంతో టెంట్ కూలిపోయింది.దీంతో గ్రామ సభలో పాల్గొన్న మర్రి కనకమ్మ తలపై టెంట్ కర్ర పడి గాయం అయింది.ఒక్కసారిగా గాలివీచడంతో టెంట్ కింద కూర్చున్న వారందరూ భయభ్రాంతులకు గురయ్యారు.ఉదయం ప్రారంభం కావల్సిన గ్రామ సభ అధికారుల నిర్లక్ష్యం వల్ల సమయానికి స్టార్ట్ కాకపోవడం వల్లనే గ్రామస్థురాలికి గాయాలు అయ్యయని అక్కడున్న వారంతా ఆరోపించారు.

## తల్లికి మొదటి ప్రాధాన్యం

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాటశాలల్లో ప్రీప్రైమరీ టీచర్,ఆయా పోస్టులను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది.అందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పోస్టులకు ప్రభుత్వ పాటశాలల్లో చదివే విద్యార్థుల తల్లికి మొదటి పాధాన్యం ఇవ్వాలని గ్రామస్థులు కోరారు.తమకు ప్రభుత్వ పాఠశాలలపై ఎనలేని విశ్వాసం,నమ్మకం ఉందని ఆ నమ్మకంతోనే తమ పిల్లలను స్థానికంగా ఉన్నా ప్రభుత్వ పాటశాలలో చదివిస్తున్నమని పేర్కొన్నారు.తమకు ఆయా పోస్టు కేటాయించడం వల్ల ఆర్థికంగా కొంత ఉపశమనం కలుగుతుందని అలా కాదని ప్రైవేటు పాటశాలల్లో చదివిన విద్యార్థుల తల్లికి అవకాశం ఇస్తే ప్రభుత్వ పాటశాలలపై తల్లిదండ్రులకు విశ్వాసం పోతుందని,రాజకీయాలకు అతీతంగా,పైరవిలకు తావివ్వకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు.

## వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి. యాకూబ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని తొమ్మిది, పదవ వార్డులో వార్డు సభను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్‌లకు సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అశోక్, యాకూబ్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, మొదటి విడుతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో లబ్ధిదారులు నిర్మాణం చేసుకోలేదని, నిర్మాణం చేయని, ఇండ్లు కట్టుకోగలిగిన లబ్దిదారులకు ఇచ్చి వృథా కాకుండా చూడాలని అధికారులను కోరారు. పలు వార్డుల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలు వెళ్లలేక ఇరుకుగా ఉండటంతో నానా ఇబ్బందులు పడాల్సిన



దుస్థితి నెలకొందన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, వెంకట్‌రెడ్డి, తిమ్మడి రవి, యాకన్న, శ్రీరంగం రామకృష్ణ, రాధ, దస్తగిరి భాగ్య, ఎండి.షమీనా, అమీనా, శోభ, శ్రీలత, లక్ష్మి , చెన్నమ్మ, సౌజన్య, శాంతమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## 14–15ఏళ్ల బాలికలు హెచ్‌పివి వాక్సిన్ తీసుకోవాలి

### ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకువాలి

### కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజాపక్షం / సంగారెడ్డి :**గర్భాశముఖ ద్వార క్యాన్సర్ నివారణకు 14–15ఏళ్ల బాలికలు హెచ్‌పివి వాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకువాలని జిల్లా కలెక్టర్ ప్ర తీక్ జైన్ పిలుపు నిచ్చారు. హెచ్‌పివి వ్యాక్సిన్ సర్వేకల్ క్యాన్సర్ నివారించడంలో అత్యంత ప్రబావవంతమైన గ ర్భాశాయ ముఖద్వారా క్యాన్సర్ నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహాలు భయాందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ వాక్సిన్‌ను తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి బాలికకు మిషన్ మోడలో వ్యాక్సినేషన్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఈ వ్యాక్సిన్ ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రిల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, సర్వైకల్ క్యాన్సర్ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా



అందిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి ప్రభుత్వం జనరల్ ఆసుప్రతితో పాటు టివివిపి ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో 14,15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 12,635 మంది బాలికలు ఉండగా ఇప్పటి వరకు 2,786 మంది మాత్రమే హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. విద్యార్థినులు ,వారి తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించి వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. హచ్‌పివి వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రబావాలు ఉండవని ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనలను పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్

**ప్రజాపక్షం/ తొర్రూరు :** రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రతీ ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తొమ్మిది, పది, పదిహేను, పదహారు వార్డుల్లో వార్డు సభను సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని అన్నారు. 200చదరపు గజాల స్థలంలో ఇండ్లు నిర్మాణం చేసే వారు తప్పని సరిగా ఇంకుడు గుంతలు నిర్మాణం చేసుకోవాలని, ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత వార్డు ఆఫీసర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రజలు తమ తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కిన్నెర కవిత, చాపల బాపురెడ్డి, ముద్దసాని సురేశ్, డాక్టర్ ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.శారదాదేవి, ఇన్‌చార్జ్ మేనేజర్ కట్టస్వామి, వార్డు ఆఫీసర్లు కనకరాజు, పట్టాభి, రాంబాయి, ఉమేశ్, ముస్తఫా, వెంకన్న, మీనేశ్వర్, ఆర్‌పీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో పెద్ద శంకరంపేట రైతు వేదికలో సోమవారం పురుగుమందులు, ఎరువులు, విత్తనాల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల తహసీల్దార్ నారాయణ, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఎమ్ఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వడంతో పాటు పిఓఎస్ యంత్రాల ద్వారానే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. టాస్కఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాయని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్ఐ నాగరాజు,ఇఒ వినీత్, డీలర్లు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు ముందుస్తు నిర్ధారణే ఆయుధం

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిఎచ్‌సీ)లో క్షయవ్యాధి (టిబి) నియంత్రణ నిర్మూలన లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య నిర్ధారణ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా టిబి రోగులకు అత్యాధునిక చేపట్టారు క్షయవ్యాధిన్ని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ ఆయన తెలిపారు.ఈసందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ ప్రజలు దగ్గు జ్వరం బరువు తగ్గడం వంటి టిబి లక్షణాలను నిర్లక్ష్యం చేమకుండా వెంటనే వైద్యులను సంప్రందిచాలని సూచించారు. ప్రభుత్వ ఆసుప్రతుల్లో టిబి నిర్ధారణ చికిత్స పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉందని ప్రజలు ఈసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గణేష్ ఎస్‌టిఎస్ భాస్కర్ రేడియోగ్రాఫర్ విజేందర్ ఎఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరుతు పాల్గొన్నారు.

## నేడు గూడూరులో సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం

**ప్రజాపక్షం/గూడూరు;**ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు జూన్ 10 వ తేదీ బుధవారం గూడూరు ఎక్సైజ్ స్టేషన్ లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు.నల్లబెల్లం నాటు సారాయి అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన రెండు ఆటోలు 40 ద్విచక్ర వాహనాలను వేలం ద్వారా విక్రయించనున్నారు.వేలం మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ పర్యవేక్షణలో జరుగుతుందని సిఐ బిక్షపతి వెల్లడించారు.వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా గూడూరు ఎక్సైజ్ స్టేసన్‌లో ఉంచిన వాహనాలకు పరిశీలించి నిర్ణీత సమయంలో బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు.వేలంలో పాల్గొనే ప్రతి ఒక్కరు సంబంధిత వాహనం అంచనా ధరలో 50 శాతం మొత్తాన్ని ఇఎండి( ఎర్నెష్ట మనీ డిపాజిట్)గాబుధవారం ఉదయం 10 గంటలలోపు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గూడూరు ఎక్సైజ్ సిఐ తెలిపారు.

## దంచి కొట్టిన వాన .. చల్లబడిన వాతవారణం..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.దీంతో అప్పటి వరకు ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలుకు ఒక్కసారిగా కురిసిన వర్షం ఎంతో ఉపశమనం కలిగించింది.సుమారు గంటపాటు వర్షం కురవడంతో రోడ్లపైకి పెద్ద ఎత్తున వరద నీరు ప్రవహించింది.వాతవారణం చల్ల పడటంతో ప్రజలు ఊపిరిపిల్చూకున్నారు.ఈ వర్షం వల్ల రైతులు తమకు కొంతమేర లాభముందని చేనుల్లో దుక్కులు దన్నుకునే అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇస్నాపూర్‌లో ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమం

**ప్రజాపక్షం / పటాన్‌చెరు :**పటాన్‌చెరు నియోజకవర్గ ం ఇస్నాపూర్ మున్సిపల్ పురపాలక సంఘం నిర్వహించిన ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు నేరుగ అదికారులు ,శాఖల ప్రతినిదులకు తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పురపాలక సంఘం ఇక్కడ మున్సిఫల్ చైర్‌పర్సన్ సుమలత, ఆద్వర్యంలో ప్రత్యేక ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించగా కో ఆప్షన్ సభ్యులు ఎంఆర్ఓ మున్సిపల్ అధికారులుగా ఉన్న ప్రతినిధులు కౌన్సిలర్లు ,ప్రజాప్రతనిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు ,సూచనలు నేరుగా అదికారులకు వద్దకు తెచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత ఈ సందర్బంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాద్యత అని తెలిపారు. వారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగించి సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి జంతుజాలానికి ,ప్రజారోగ్యానికి కలిగే హానిలను వివరించి పర్యావరణ అవగాహన పెంచే చర్యలపై లోకాలను ఆకర్షించారు. అదే సమయంలో సుమలత ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి అర్హులైన ప్రతి వ్యక్తి తమ పేరు ఓటరు జాబితాలో ఉన్నదో లేదో తప్పక పరిశీలించాలని అవసరమైతే మార్పులు, చేర్పులు, చేసుకోవాలని సూచించారు. బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒటు కీలకమని ఓటింగ్ అదికారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని పరోక్షంగా గుర్తు చేశారు.

## ప్రజావాణిలో పిర్యాధులను స్వీకరించిన సిపి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం శాంతి భద్రతలకు సంబందించి ప్రజలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను కలుసుకొని ఫిర్యాదులను అందజేశారు. ఫిర్యాదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సంబదించిన పోలీస్ అధికారులకు ఫోన్ చేసి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి భాదితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అదేశించారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది సైతం శాఖ పరమైన సమస్యలపై సీపీ కలుసుకొని వివరించడం తో పాటు వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సర్పంచ్ లావుడ్య బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని పెద్ద తండా కె లో బడిబాట కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ నాయక్ మనుమడు రిశాంత్ చౌహాన్‌ను ఎంపీపీఎస్ ప్రభుత్వ స్కూల్‌లో చేర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలందరికీ మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు శేషు, అనిల్, నవీన్, ఏఏపీ చైర్ పర్సన్ అశ్విని, అంగన్వాడి టీచర్ సరోజిని, మల్లు, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## సాగంటి మంజులను అభినందించిన ఎపి మంత్రి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఈ నెల 6,7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో శ్రీ శ్రీ కళావేదిక, చైతన్య సారస్వత పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో హనుమకొండకు చెందిన ప్రముఖ విద్యా వేత్త, సామాజిక వేత్త, కవయిత్రి, చిత్రకారిణి ఐన డాక్టర్ మంజుల సాగంటి తనదైన శైలీ లో తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని,అమ్మ భాషైనా తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇవ్వాలని స్వయంగా రాసి కవితా గానం చేసినందుకు, తెలుగు భాష, కళల పట్ల చేస్తున్న సేవకు, చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వీసీ చైతన్య రాజు చేతుల మీదుగా సన్మానం తో మంత్రి నుండి పలు ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో సంస్థ జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి, నానో యూరియా వినియోగంతో రైతుల లాభపడాలి

### గాజులగట్టు హరిచంద్రతండా ప్రజాపాలన గ్రామసభలో మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్




**ప్రజపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని గాజులగట్టు హరిచంద్రతండా గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వ్యవసాయాభివృద్ధి పర్యావరణ పరిరక్షణ నేల సారవంతత పెంపుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్దతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చుని తెలిపారు. వ్యవసాయశాఖ చేపడుతున్న ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం ద్వారా పంటల సంరక్షణ నేల ఆరోగ్య పరిరక్షణ ప్రకృతి వనరుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఒకే భూమిలో ప్రతి సీజన్‌లో వేర్వేరు పంటలను సాగు చేసే పంట మార్పిడి విధానం రైతులకు ఎంతో ప్రయోజనకరమని వివరించారు. దీనివల్ల నేల సారవంతత పెరగడంతో పాటు పురుగులు వాధ్యుల ప్రభావం తగ్గి ఎరువుల ఖర్చు తగ్గుతుందని తెలిపారు. నీటి వినియోగం సమర్థదంతంగా జరిగి రైతులకు ఆర్థిక భద్రత కూడా కలుగుతుందని చెప్పారు. వరికోత అనంతరం మిగిలే వరి కొయ్యాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడమే కాకుండా నేలలోని ఉపయోగకర సూక్ష్మ జీవులు నశించి నేల నాణ్యత దెబ్బతింటుందని హెచ్చరించారు. కోయ్యాలను కాల్చకుండా నేలలో కలపడం పశువుల మేతగా వినియోగించడం బయోగ్యాస్ తయారీకి ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ పద్దతులను రైతులు అవలంబించాలని సూచించారు.రైతులు అధిక మొత్తంలో సాధారణ మూరియాను వినియోగించకుండా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. నానో మూరియా ద్వారా పంటలకు అవసరమేన పోషకాలు సమర్థవంతంగా అందడంతో పాటు ఎరువుల వ్యయం తగ్గి పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని వివరించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు బోడ సునీత వీరన్న నాయక్ బట్టు మౌనిక సదీర్ ఉపసర్పంచ్‌లు ఎఈఓలు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు..

# బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన యోధుడు: బిఆర్ భగవాన్ దాస్

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన యోధుడు బీఆర్ భగవాన్ దాస్ అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బీఆర్ భగవాన్ దాస్ జయంతి సందర్భంగా హనుమకొండ లోని అశోక జంక్షన్ లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పేదల బాగు కోసం జీవితాంతం పోరాడిన యోధుడు భగవాన్ దాస్ అని అన్నారు. వరంగల్ నగరంలో సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికుల హక్కుల కోసం బీఆర్ భగవాన్ దాస్ పోరాడారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమల సాధనకు, నగరానికి తాగునీటి కోసం పోరాడారని తెలిపారు. ఆనాడు భగవాన్ దాస్ స్థాపించిన గుడిసెల కాలనీలలో పేదలకు బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో ఇండ్ల పట్టాలు అందించి పేదల కలను సాకారం చేశామని అన్నారు. బీఆర్ భగవాన్ దాస్ స్పూర్తితో ప్రజల తరపున పోరాడుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, పానుగంటి శ్రీధర్, కొడకండ్ల సదాంత్, గొర్రె విజయ్, కాల్వ సుదర్శన్, శ్యామ్ సుందర్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ కల్పించడం లేదని ప్రజావాణిలో కౌన్సిలర్ ఫిర్యాదు



**ప్రజాపక్షం/ములుగుః** ములుగు మున్సిపాలిటీ 18వ వార్డు పరిధిలో జరుగుతున్న సెంటర్ లైటిగ్ రోడ్డు వరకు అభివృద్ధి పనుల విషయంలో స్థానిక కౌన్సిలర్లకు ప్రొటోకాల్ పాటించడం లేదని కౌన్సిలర్ బైకని అనూష సాగర్ ఆరోపించారు. వార్డు అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపన బోర్డులపై తమ పేర్లను ఉంచడం లేదని, మున్సిపల్ అధికారులు తమను సంప్రదించడం లేదని వారు వాపోయారు. 18వ వార్డులో అంగడి మైదానం అభివృద్ధి పనులు, మెయిన్ రోడ్డు నుండి గొల్లవాడ రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ పనులకు సంబంధించిన శంకుస్థాపన బోర్డులపై స్థానిక కౌన్సిలర్‌గా తమ పేరు లేదని కౌన్సిలర్లు గుర్తించారు. ప్రజా ప్రతినిధులుగా తమకు తగిన గౌరవం ఇవ్వడం లేదని, కౌన్సిలర్ ప్రోటోకాల్‌ను అధికారులు విస్మరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కౌన్సిలర్లు బైకని అనూష సాగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వార్డు పరిధిలో జరిగే ఏ అభివృద్ధి పని అయినా స్థానిక కౌన్సిలర్‌కు తెలియజేయకుడా, వారిని సంప్రదించకుండా ముందుకు తీసుకెళ్లడం సరికాదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. కౌన్సిలర్ల వినతిని పూర్తిగా విన్న కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు తగిన గౌరవం, ప్రోటోకాల్ పాటించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్లకు భరోసా ఇచ్చారు. వార్డు అభివృద్ధి అంటే కౌన్సిలర్‌ను కలుపుకొని పోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కానీ మా వార్డులో జరుగుతున్న పనుల విషయంలో మమ్మల్ని పట్టించుకోవడం లేదని, శంకుస్థాపన బోర్డులపై పేర్లు లేకుండా చేయడం మా గౌరవానికి భంగం అని కౌన్సిలర్లు బైకని అనూష సాగర్ అన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడంలో కౌన్సిలర్ సంతోషం వ్యక్తం చేశారు. ఇకపై వార్డు అభివృద్ధి పనుల విషయంలో ప్రొటోకాల్ పాటిస్తారని, తమకు సమాచారం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మన ఊరు బడి.. మన పిల్లల బంగారు భవిష్యత్తు..

### చర్లపల్లి సర్పంచ్ బండి రేణుకా శంకర్



**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్ బడిబాట కరపత్ర ఆవిష్కరణ చేశారు.సర్పంచ్ బండి రేణుక శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య,గుణాత్మక విద్య అందుతుందని,పాఠశాలలో మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఉన్నదని,ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్,మధ్యాహ్న భోజనం ఉంటుందని,ఈ విద్యా సం.నుండి పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభమైన అని,నాలుగు సం.లు నిండినటువంటి పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే ఇక నుండి చేర్పించవచ్చని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు.మన ఊరిలో ప్రభుత్వ బడి ఉండగా ప్రైవేట్ బడులకు పంపడం ఎందుకని,మన ఊరు బడి మన పిల్లల బంగారు భవిష్యత్తు అని,నేడు మీ పిల్లలను చేర్పించండి రేపటి భవిష్యత్తును నిర్మించండని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్,ఉపాధ్యాయులు పుల్లూరి రామకృష్ణ,తల్లిదండ్రులు చిరంజీవి,సుధ,పాల్గొన్నారు.

## సాయమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మంగళపల్లి సాయమ్మ మృతి చెందడంతో సంఘమిత్ర సహకార సొసైటీ సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సహకార సొసైటీ ఫౌండర్ ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ కడు పేదరికంలో ఉన్న సాయమ్మ అకాల మరణం బాధాకరమని అన్నారు. సాయమ్మ మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. కష్టకాలంలో సాయమ్మ కుటుంబానికి మానవత్వంతో అండగా నిలవాలన్న సంకల్పంతో సంఘమిత్ర సహకార సొసైటీ సభ్యులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొసైటీ సభ్యుల పరస్పర ఆర్థిక సహకారంతో సేకరించిన రూ.ఐదువేల నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంటుందన్నారు. సేవా దృక్పథం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మిత్ర సహకార సొసైటీ ప్రధాన కార్యదర్శి యాకయ్య, మేనేజర్ మల్లేశ్, సొసైటీ సభ్యులు చంద్రయ్య, సాయిలు, యాకయ్య, చంద్రయ్య, ఉపేంద్ర, కవిత, స్వరూప, మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## 14న అస్మిత ఖేళో ఇండియా బాలికల సైక్లింగ్ పోటీలు

**ప్రజాపక్షం/ములుగుః** ఈ నెల 14న ములుగు జిల్లా కేంద్రంలో అస్మిత ఖేళో ఇండియా మహిళా బాలికల సిటీ సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో పోటీలు జరుగాయని అన్నారు. విజేతలకు మెరిట్ సర్టిఫికేట్‌తో పాటు మెడల్స్ అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈ పోటీల్లో పాల్గొన్నవారికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్ సైతం అందిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు తమ సొంత సైకిల్, ఆధార్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలని, ఆసక్తి కల వారు ఈ నెల 12 తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నంబర్ 8886817492 సంప్రదించాలని కోరారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని బస్వాపూర్ సర్పంచ్ అలేటి కవిత లోలకర్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామ సచివాలయంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధి కోసం పలు తీర్మాణాలు చేసి పాలక పక్షం ఆమోదించింది. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత లోలకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామస్థులంతా వారి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం నిధుల నుండి వచ్చే ప్రతి పైసా గ్రామాభివృద్ధికి వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో తమ గ్రామం నిర్మల్ పురాస్కారం అందుకున్న విషయం గుర్తుజేస్తూ అదే స్పూర్తితో ముందుకు సాగుతామని వెల్లడించారు. ఇప్పటీకే గ్రామంలో నూతనంగా విద్యుత్ ట్రాన్సపర్మార్ ఏర్పాచేసి విద్యుత్ సరఫరాను మేరుగు పరిచినట్లు తెలిపారు. అలాగే సిసి రోడ్లు నిర్మించినట్లు స్పష్టం చేశారు.

## రేగోడ్‌లో మోస్తరు వర్షం

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండలంలో సోమవారం ఉదయం మోస్తరు వర్షం కురిసింది ఇప్పటికే దూకులు దున్ని పెట్టుకున్నారు రైతులు విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు పత్తి పెసరి మినిమమ్‌లు కంది విత్తనాలు వేశారు రైత్తులు పొలం పనులు బిజీగా మారారు

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన మంగళపల్లి పొట్టి సాయమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి దశదిన కర్మ కార్యక్రమానికి యాబై కిలోల బియ్యాన్ని మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ తనవంతు సహాయాన్ని అందజేస్తున్నానని చెప్పారు. సాయమ్మ మృతి చెందడం బాధాకరమని, మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా యువ నాయకురాలు రాయిశెట్టి మానస యాకేందర్, గరుకు యాకయ్య, చంద్రయ్య, బి.ఉప్పలయ్య, సాయిలు, యూత్ నాయకులు బాలాజీ, మురళి, చంటి, ప్రశాంత్, మధు, మహిళా నాయకులు ఉప్పలమ్మ, వెంకటమ్మ, ఎలేంద్ర, నాగమ్మ, మమత, అంజలి, మహేంద్ర, బుచ్చమ్మ, మైబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించెందుకే గ్రామ సభ-



**ప్రజాపక్షం/మెదక్ :** గ్రామ ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సభలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం చేగుంట మండల కేంద్రంలోని గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 4,6,8,10, తేదీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్నా కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగహన కల్పిస్తున్నాట్లు పేర్కొన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సభలో మద్యపాన నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానం





**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా లో మద్యపాన నిషేధం మరో గ్రామం చేరింది మండలంలోని జగ్యిర్యాల గ్రామంలో సోమవారం గ్రామా సభలో మద్యపాన నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు గ్రామ సర్పచ్ వీరమని ఆధ్వర్యంలో గ్రామా సభలో గ్రామంలో మద్యం అమ్మితే 10000, జరిమానా పట్టించిన వారికి 5000, బహుమతి అందిస్తామంటూ తీర్మానం చేయడం జరిగింది మద్యపానం నిర్మూలనకు యువత మహిళలు అధికారులు సహకరిస్తామని తీర్మానం చేశారు ఇప్పటికే రేగోడ్ మండలంలోని కొత్వాల్ పల్లి గ్రామంలో 10 సంవత్సరాలుగా మద్యపాన నిషేధం అమలవుతుంది తిమ్మాపూర్ గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా మద్య నిషేధించారు ఆర్ ఇటిక్యాల మర్పల్లి తదితర గ్రామాల్లో మద్య నిషేధాని శ్రీకారం చుట్టిన మళ్లీ యదావిధిగాని కొనసాగుతున్నాయి అయా గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య ఉప్ప సర్పంచ్ బోయిని రమేష్ మాజీ సర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు

# అందరి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** ప్రజలందరి సహకారంతోనే గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీఓ రాజిరెడ్డి అన్నారు. నిజాంపేట మండలంలోని నందగోకులం గ్రామంలో సోమవారం రోజున గ్రామ కార్యదర్శి భాగ్య, గ్రామ ఉపసర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామసభకు ప్రత్యేక అధికరిగా ఎంపీడీఓ రాజిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ తడి, పోడి చెత్త పై అవగాహన తెలుసుకోవాలని వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తలపై సలహాలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, వర్షం నీటిని సంరక్షించుకోవాలని అన్నారు. పరిశుధ్యంపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ఏపిఎం అశోక్, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, కానిస్టేబుల్ నవీన్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్, విఓఏ పాతూరి బాల్‌రెడ్డి, భూపతి రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సమ్మిళిత అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సెర్ప్ ఆధ్వర్యంలో దివ్యాంగు సమ్మిళిత అభివృద్ధి అంశంపై ఆకార్ ఆశ వైద్యశాల హైదరాబాద్ సౌజన్యంతో శారీరక లోపాలు ఉన్న వ్యక్తులను గుర్తించడం వారి అవసరాలను అంచనా వేయడం వారికి అవసరమైన సేవలు సహాయ సహకారాలు అందించేందుకు చేట్టాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం పాత డిఆర్‌డిఏ కార్యాలయం సంగారెడ్డి లో నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి డైరెక్టర్ పిడబ్ల్యు డి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల సంక్షేమం సాదికారత ,సమాజంలో వారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం పై ప్రసంగించారు. గ్రామ స్థాయిలో దివ్యాగులను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు వైద్య సేవలు ఉపాది అవకాశాలు పునరావాస సదుపాయాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి అదికారి పాల్గొని ఆకాశ ఆశ వైద్యశాల నిపుణులు శారీరక వైకాల్యాల వాటి గుర్తింపు సేవలపై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పెన్షన్లు జీవనోపాది అవకాశాలు ,ఆరోగ్య సేవలు, అందేలా సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం వారి హక్కులను పరిరక్షించడం సామాజిక ,ఆర్థిక సాదికారతను బలోపేతం చేయడం అలాగే సమాజంలోని అన్ని వర్గాలతో సమాన బాగస్వామ్యాన్ని కల్పించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే జిల్లా సమాఖ్య మండల సమాఖ్య పాలక వర్గ సభ్యులు సిబ్బంది డిపియం లు.ఏ పియం లు కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు పెద్ద పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలి

### సర్పంచ్ బైర మానస రాజేందర్



**ప్రజాపక్షం/బెజ్జంకి :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్దిలో ప్రజలు భాగస్వాములవ్వాలని పరిసరాల పరిశుభ్రత,నీటి సంరక్షణ,చెట్లు నాటడం వంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.గ్రామంలో రోడ్లు,మురికి కాల్వలు,తాగునీటి సౌకర్యాలు,వీధి దీపాలు,పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించేందుకు కృషి చేస్తానని అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు, వార్డు సభ్యులు, వివి శాకల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### రాజీ పడదగిన అన్ని కేసుల్లో కక్షిదారులు పరస్పర సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిద్దికునేందుకు లోక్ ఆదాలత్ ఒక మంచి అవకాశామని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని ,జీవితాలను ఇబ్బందులకు గురిచేయకుండా చూసుకోవాలన సూచించారు. జిల్లాలో నమోదైన చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసుల్లో కక్షిదారులు పరస్పర అవగానతో రాజీ పడేందుకు లోక్ ఆదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు. రాజీ పడదగిన కేసులు ,క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు ,ఆస్తి విభజన కేసులు , కుటుంబ ,వైవాహిక వివాదాలు ,బ్యాంకు రికవరీ కేసులు ,విద్యుత్ చౌర్య ం కేసులు, చెక్ బౌన్స్ , కేసులు తదితర అంశాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చాని తెలిపారు. జాతీయ లోక్ ఆదాలత్ విజయవంతం కావడానికి అదికారులు నుంచి కానిస్టేబుళ్ల వరకు ప్రతి ఒక్కరూ బాద్యయుతంగా వ్యవహరించాలని రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. లోక్ ఆదాలత్ ద్వారా వేగవంతమైన సులభమైన ,సామరస్యపూర్వక పరిస్కారం, లబిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.

## వర్షానికి తడుస్తున్న ధాన్యం ఆందోళన చెందుతున్న రైతులు



**ప్రజాపక్షం/రేగోడు:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మూసేస్తుందని తెలియడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే 10 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచిన వరి ధాన్యం వర్షాలకు తడుస్తుండగా మరోపక్క కొనుగోలు చేయక పోవడం తో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ట్రాన్స్పోర్ట్ కొరతతో కొనుగోలు చేసిన ధాన్యం వెళ్లడం లేదని సిబ్బంది తెలిపారు ధాన్యం పూర్తిస్తాయిలో పంపిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాసిల్దార్ దత్తారెడ్డి అన్నారు